## క్లుప్తంగా

### తహసీల్దార్‌కు వినతి

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామ శివారులో సర్వే నంబర్ 21లో గల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని కోరుతూ ఆ గ్రామస్తులు శనివారం తహసీల్దార్ హరిప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతరాజు సైదులు, మోడెపు సురేందర్, కృష్ణ, మల్లేష్ పాల్గొన్నారు.

### ఆత్మీయ భరోసా ఇవ్వాలి

పెన్‌పహాడ్ : భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పెన్‌పహాడ్ మండలం మాచారం గ్రామంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కొండమీది రాములు తదితరులు పాల్గొన్నారు.

### క్షయవ్యాధి నిర్మూలనకు కృషిచేయాలి

అర్వపల్లి: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జాజిరెడ్డిగూడెం మండల వైద్యాధికారి డాక్టర్ బి.నగేష్‌నాయక్ కోరారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శనివారం క్షయవ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మందికి పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, టీబీ నివారణ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్ గిరిజ, జయమ్మ పాల్గొన్నారు.

### ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

సూర్యాపేట అర్బన్ : ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోకుండా నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సూర్యాపేటలో జిల్లా రవాణా శాఖ అధికారి ప్రకాష్‌రెడ్డికి వినతి పత్రం అందించి మాట్లాడారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, దూదిపాల ప్రవీణ్, మండడి శ్రీధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### మద్యపానం హానికరం

మద్దిరాల : మద్యం తాగడం ఆరోగ్యానికి హానికరమని సీఐ నర్సింహారావు, గోరెంట్ల జెడ్పీహెచ్‌ఎస్ తెలుగు ఉపాధ్యాయుడు ప్రభాకర్ అన్నారు. శనివారం మద్దిరాలమండల కేంద్రంలో డ్రగ్స్, గంజాయి, మద్యం వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ.వీరన్న, పోలీస్ సిబ్బంది, యువత, ప్రజలు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్లు రావొద్దని రాస్తారోకో

అర్వపల్లి: తుంగగూడెం ఇసుక క్వారీ నుంచి సాండ్ ట్యాక్సీ విధానం ద్వారా రవాణా అయ్యే ఇసుక ట్రాక్టర్లను జాజిరెడ్డిగూడెం గ్రామం నుంచి కాకుండా నాగారంబంగ్లా మీదుగా నడిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం గ్రామంలో జాజిరెడ్డిగూడెం గ్రామంలోని కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, న్యూడెమోక్రసీ, సీపీఎం పార్టీలతో పాటు గ్రామస్తులు వడ్డెర కాలనీ వద్ద రాస్తారోకో నిర్వహించారు. దీంతో తహసీల్దార్ శ్రీకాంత్ గ్రామానికి వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వైన్ షాపులో ఘర్షణ.. వ్యక్తికి తీవ్రగాయాలు

నూతనకల్ : వైన్ షాపులో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి నలుగురిపై పోలీసులు శనివారం సాయంత్రం కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నూతనకల్ మండల కేంద్రంలోని వైన్స్‌లో శనివారం సాయంత్రం మండల కేంద్రానికి చెందిన సమ్మెట లింగస్వామి, మాచనపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల విజయ్ తమ స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తుండగా.. పక్క టేబుల్‌పై మద్యం సేవిస్తున్న ఉప్పుల విజయ్, సురుగు పవన్, సురుగు కిట్టు, గోపితో వారికి ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో వారు నలుగురు కలిసి లింగస్వామిపై బీరు బాటిల్‌తో దాడి చేయగా అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం లింగస్వామిని మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దాడి చేసిన నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### విద్యుదాఘాతంతో గేదె మృతి

ఆత్మకూరు: మండల పరిధిలోని పీపానాయక్ తండాలో శనివారం విద్యుదాఘాతంతో గేదె మృతిచెందింది. పీపానాయక్ తండాకు చెందిన గుగులోతు రవీందర్ తన గేదెను మేతకు వదిలిపెట్టగా.. అది గ్రామ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తూ విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# యోగాతో ప్రశాంత జీవనం

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని ఆసనాలు వేశారు. యోగాతో ప్రశాంత జీవనం సాగించవచ్చని యోగా గురువులు పేర్కొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలో యోగాసనాలు వేస్తున్న అధికారులు



సూర్యాపేటలో యోగాసనాలు వేస్తున్న యోగా గురువు చాడ పాపిరెడ్డి, ఆయన శిష్యులు



సూర్యాపేటలోని బాలాజీ గార్డెన్స్‌లో ఆసనం వేస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు తదితరులు



సూర్యాపేట మండలం బాలెంలలోని ఎస్సీ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో..



పెన్‌పహాడ్‌లో అధికారులు, ఉపాధి కూలీలు



సూర్యాపేట యోగా శిక్షణ కేంద్రంలో..



నాగారం : పసునూర్ మోడల్ స్కూల్‌లో యోగా డే ఆకారంలో విద్యార్థులు



తిరుమలగిరిలో యోగా సాధన చేస్తున్న పోలీసులు, విద్యార్థులు



ఆత్మకూర్ (ఎస్) జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆసనం వేస్తున్న విద్యార్థులు



తుంగతుర్తి : పోలీస్ స్టేషన్‌లో..



సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలో..



నూతనకల్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం



అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగా దోహదం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

చివ్వెంల : సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత, జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి, సకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటరమణ, యోగా ట్రైనర్లు భిక్షపతి, రూప,



యోగా చేస్తున్న జిల్లా ప్రధాన జడ్జి, న్యాయమూర్తులు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయయిన రాజు, డీఎల్ఎస్ఏ నామినేటెడ్ జి.మధు, అల్లంనేని వెంకటేశ్వర్‌రావు, డిఫెన్స్ కౌన్సిల్స్ బి.వెంకటరత్నం, బట్టిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో ఒత్తిడి దూరం



కలెక్టరేట్ ఆవరణలో ఆసనాలు వేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అధికారులు

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

భానుపురి (సూర్యాపేట) : ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా మానసిక ఒత్తిడి దూరమవుతుందని, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలోని గార్డెన్‌లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యోగాలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజూ క్రమం తప్పకుండా యోగా చేయటం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ లభించడంతోపాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కుమార్, కరుణాకర్‌రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, యోగా గురువు పాపిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### యోగాతో మానసిక దృఢత్వం

● ఎస్పీ నరసింహా

సూర్యాపేటటౌన్ : యోగాతో మానసిక దృఢత్వంతోపాటు మంచి ఆరోగ్యం చేకూరుతుందని ఎస్పీ కె.నరసింహ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం సూర్యాపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ యోగా చేయడం అలవాటు చేసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, సీఐలు రాజశేఖర్,



యోగాసనాలు వేస్తున్న ఎస్పీ, పోలీస్ సిబ్బంది

శివకుమార్, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐలు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, మహేష్, ఎస్ఐలు సాయిరాం, సైదులు, ఏడుకొండలు, మహేశ్వర్, మౌనిక, నీలిమ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సూర్యాపేట : ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డులో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, గౌసుద్దీన్ ,మనోజ్ ,యాదగిరి, టీఎంసీ శ్వేత, వార్డు అధికారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మురుగు కాల్వలో ఆయిల్ బాల్స్ వేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**మినీ ట్యాంక్ బండ్‌పై ఫుడ్ ఫెస్టివల్**

సూర్యాపేట అర్బన్ : వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్‌పై మెప్మా ఆధ్వర్యంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళా సభ్యులు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, డీఈఈ సత్యారావు, టీపీఓ సోమయ, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఏడీఎంసీ రేణుక, టీఎంసీ శ్వేత, సీఈఓ రోజా ఉమారాణి, సువర్ణ, మహిళా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాలను అరికట్టాలి

నాగారం : బాల్య వివాహాలు, అక్రమ దత్తత, బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలని నాగారం మండల వైద్యాధికారి డాక్టర్ బొమ్మగాని హర్షవర్ధన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో బాల వివాహాల నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సు బాల్య వివాహాలు చేసుకుంటుంటే ఆరోగ్యపరంగా అనేక అనర్థాలకు దారితీస్తుందన్నారు. పిల్లల దత్తతను చట్టపరంగా తీసుకోవాలని, బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మాలోతు బిచ్చునాయక్, హెచ్‌ఈ విమల, పీహెచ్‌ఎన్ అరుణ కుమారి, సూపర్‌వైజర్ రామచంద్ర, జిల్లా కౌన్సిలర్ శోభారాణి, యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్య సిబ్బంది

### కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

తుంగతుర్తి : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచాలని డీఐఈఓ భానునాయక్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. అనంతరం కళాశాలలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్, రాజామోహన్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఉన్నారు.



మాట్లాడుతున్న డీఐఈఓ భానునాయక్

### మంద కృష్ణమాదిగకు సన్మానం



మంద కృష్ణమాదిగను సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

అర్వపల్లి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను శనివారం అర్వపల్లిలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో పర్యటించి వెళుతున్న కృష్ణమాదిగను ఇక్కడ ఆపి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న డీఈఓ

సూర్యాపేటటౌన్ : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు డీఈఓ కొమ్ముకాస్తున్నారని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ ఆరోపించారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని 60ఫీట్ల రోడ్డులో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో డీఈఓ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ కి పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవడంలో డీఈఓ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారన్నారు. పాఠశాలలో దుకాణాలు తెరిచి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, షూ, బెల్ట్ , బ్యాగులు అధిక ధరలకు విక్రయిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పులుసు శ్రవణ్ కుమార్, రేపల్లె అజయ్, పల్లెపంగా శివ, విద్య గిరి వేణు, అరుణ్, గోపి, జనార్దన్, చింటూ, సోహెల్, కరీం పాల్గొన్నారు.




డీఈఓ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ



తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్లు, సామగ్రిని అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993–94 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు శనివారం లక్ష రూపాయల విలువైన 40 సీలింగ్ ఫ్యాన్లు, 20 ట్యూబ్ లైట్లు, ఇతర సామగ్రిని హెచ్‌ఎం దామెర శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుంపల కృష్ణారెడ్డి, పయ్యావుల వెంకన్న, రవీంద్రనాథ్ ఠాగూర్, బుచ్చిమల్లు, ఎల్ల గౌడ్, శ్రీశైలం, అరుణ, భారతమ్మ, ఉపేందర్, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

**విద్యార్థులకు బ్యాగులు పంపిణీ**

అర్వపల్లి: మండల పరిధిలోని కోమటిపల్లి పీఎస్‌లో చీదెళ్ల గ్రామానికి చెందిన పొదిళ్ల నాగేశ్వర్‌రావు-మాధవిలత దంపతులు విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం. ఉల్లెందుల సైదులు, ఉపాధ్యాయురాలు సృజన, అంగన్‌వాడీ టీచర్ శివరంజని, గోపాల్, పద్మ, యశోద పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి



ఎమ్మార్సీలో నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈఓ బాలునాయక్

అర్వపల్లి: పేద, మధ్య తరగతి పిల్లల కోసం అన్ని రకాల వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు ఆదరించాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని 22 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మంజూరైన 21,052 నోటు పుస్తకాలను శనివారం ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక పీఎస్ హెచ్‌ఎం మంగలపల్లి యాకలక్ష్మి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రమేష్, విజయకుమార్, రేణుక, స్వరూపరాణి, శైలజ పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

అర్వపల్లి: మండలంలోని సూర్యానాయక్‌తండ, వీర్యానాయక్‌తండాలో ఇటీవల మృతి చెందిన లూనావత్ సోమ్లి, జేమ్లానాయక్, బాణోతు బూబ కుటుంబ సభ్యులకు శనివారం డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానంద చారి రూ.15 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ దిక్సూచి జయశంకర్



సూర్యాపేటలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీజేఎస్ నాయకులు



అర్వపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట : తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి ఆచార్య జయశంకర్ అని, ఆయన పోరాట స్ఫూర్తితో ఉద్యమ ఆకాంక్షల సాధనకు ముందుకు సాగాలని తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు కుంచం చంద్రకాంత్ పిలుపునిచ్చారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం సూర్యాపేటలోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు జనసమితి జిల్లా అధ్యక్షుడు కొల్లు కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి గోపి, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మల వినయ్ గౌడ్, వీరేష్ నాయక్, దివాన్, సతీష్, వేణు, రాజ్, లోకేష్, చంద్రం, ఎల్లన్న పాల్గొన్నారు.

**తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి**

తాళ్లగడ్డ (సూర్యాపేట) : తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి కోరారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో కత్తురోజు వీరాచారి, కొసనోజు సైదాచారి, కేశవరపు సంపత్, కత్తురోజు మనోజ్ చారి, గోపి తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తిలో..**

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జయశంకర్ సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ ,మండల నాయకులు మట్టిపెల్లి వెంకట్, గోపగాని రమేష్, తడకమళ్ల రవికుమార్, నాయకులు కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, పోడేటి లతీఫ్, బొజ్జ సాయికిరణ్, మధు పాల్గొన్నారు.

**ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

అర్వపల్లి: ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శనివారం అర్వపల్లిలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ దిర్శనపు కృష్ణమూర్తి, దడిపల్లి వెంకట్, సత్తయ్య, అనిల్, మల్లేష్, అంజి, వీరయ్య, అజాబ్‌సింగ్ మల్లయ్య, శ్రీనివాస్, రమణ, చిరంజీవి, మధు, వీరపాపయ్య, మౌలానా తదితరులు పాల్గొన్నారు.